ప్రేక్షకులు

శ్రీ అత్తిలి సూర్యనారాయణమూర్తి

'ఏమిటీ యీ భాగోతం అంతా? అనో'-'బ్రతుకే ఓ భాగోతం' అనో అనటం మామూలైంది...' జీవితం నాటకమనీ, తతంగమంతా నటన అనీ ప్రతి ఒక్కరూ నమ్మినవిషయాలు.

ఎఱిగున్న విషయాలే ఐనా; భిన్నభిన్న ప్రకృతులు విడిగా చిత్రించుకోటంలోకంటె, కుదిమట్టంలో ఒకేరంగస్థలాన్ని-కళ్ళను—మెరసేట్టు చేయటంలో-ఒకరికా యిద్దరికా?!—పశులూ వందలూ మీద ఏక ముహూర్తాన ఐక్యానుభావమైన హృదయ స్పందనాలు సలుపవీలు...

ఐతే వాచికాంగికాభినయం స్వాభావికమై తేనే మనస్సుకుపట్టి ఊగిసలాడేది...

పురాణాలై ప్రజాజీవితంలో మఱుగుపడుతూన్న విషయాన్ని సున్నితంగా ముందుకు తెచ్చి నీతిఅ నేది నశించకుండా అరికట్టాలనే ఆవేశం, ఆవేదనా, ఫలితంగా, 'తోలుబొమ్మలూ, భాగోతం-వీధినాటకం' పునాదిరాళ్ళుగా ఉపయోగించుకున్నారు.

మంచునకు లెక్కచేయకుండా తెల్లవార్లూ గడ్డిమెత్తల నాశ్రయించుకుని కూర్చుని — ఏమంటే, మొదట్లో, కథ యింకా రక్తికట్టాక కదలవచ్చుననీ, తీరా కాస్సేపు కూర్చున్నాక, ఆ కథా నాయకుడో నాయికో కష్టాలల్లో ఉండేఘట్టమే కనకవస్తే, అమ్మో! 'యీ పట్టులో కదలివెళ్ళటం ఎల్లాగ?! తమకీ రావొచ్చు యిల్లాంటివి! ఇల్లావెళ్ళిపోయే, అసుభ్భావధానులు యిన్నికష్టాలు రాల్చుకుంట!' అనుకొని సుఖాంతంచూసి మరీ కదలేసరికి కొంకులు కూసేవంటి!

'అరి! అరిచ్చంద్రమారాజు ఎన్నికట్టాలు పడ్డాడురా! అయితేం, ఆడిగుంపతెగ యిస్సామిత్తుడికి లొంగితేనా?! సత్తెంఅంటే అదీ, అందుకే అన్ని వొరాలు!!' అనుకుంటూ యిళ్ళకుసాగేవారు...

సాలుకోసారి, ప్రజాహృదయాన్ని సశ్యంకేసి మళ్ళించిన ఆ భాగోతం పెద్ద, తాళాలువాయించుకుంటూ ప్రతీసమ్మం త్రొక్కటం ఆవేసంలోనే! ఆయూరి పెద్దకాపు—లేదా, కాస్తకల ఆసామీ అల్లా—తిన పైమీది వస్త్రంయిచ్చో, యింతధాన్యం కొలిచో, యీ కళావేత్త విధానపునాదులు చవుడు పట్టకుండా—ఏమీఅంటే, కాలంమార్పు ప్రవాహపు తాకిడినుంచి ఊడి బెళ్ళలు పడకుండా—పూతమెఱుగులుపెట్టి ఆ కళామందిరాన్ని నిలబెట్టుతూండటం ఆచారమైంది.

ఇక్కడొక మాట:

సత్యాన్ని — ఋతాన్ని — ఆరాధించటంలో సర్వమూ ఆఖరికి తానూ ఆహుతి అయ్యేఘట్టంలో, ప్రజాహృదయాన్ని దూసుకుపోయే వెలుగుల్ని ప్రసరించగల తావుల్లో ముసుపు తెఱనైచుటలో ప్రేక్షక జన సంద్రంలో తుఫానురేపే గతులున్నాయి అని అనుకోలేదు ఆనాటిపెద్దలు. నేటికీ అదే అనుసరణగా ఉంది. ఔను, పట్టుకొన్న పాతది వదలటం, వదలి పోవటం, ఎట్లాగ మరి?

జడవర్ణన:

వీధి నాటకాలల్లో పాత్రలు యించుమించు అంతా ఎవరెవరో తెలిసేట్టు ముందుగానే, రంగస్థలాన్ని అలంకరించటంకద్దు. వేషాల్నిబట్టి పాత్ర నిరూపణ. శరీరమాద్యంఖలు ధర్మసాధనం; అంచేతే రక్షక సాధనాలైన వస్తువులే అలంకారాలు.

కృష్ణుడు వచ్చేఉంటాడు; ఏమూలనో కూర్చునే ఉంటాడు. ఇక—సత్యాదేవి, చూడండీ! యీమె తెల్లనిచీరలేగాని ధరించదు 'తెల్లనిచీరలుగ్ విరులు తిమ్యదనంబును మెచ్చు, వెంట్రుకల్ నల్లన' యిత్యాది గుణాల్ని సభ్యులు ఆయాపాత్రల్లో గమనించి పద్మినీ జాతి పడతిగా ఎంచుకోవాలి. ఇల్లాంటివెనో

పాత్రలూ, ప్రేక్షకులూ కూడా గమనించేవీ, ఉల్లాస పర్చువ నేవీని!

సత్యా, కృష్ణుడు రానందుకూ, వెన్నెల వేడికీ, వియోగబాధలో, తెర-సగం సగంగా పట్టి ఉంటుంది; ఉంచుతారనండి-తన వాల్జడ యావలికి పడవైచి తన హృదయబాధ అంతా ఆ వేణీవర్ణనలో వెలిబుచ్చుతుంది. ఒక హారమో, అంగుళీయకమో సంధాన కర్తగా-సంసారం పొత్తుపర్చి, పాలమల్లెలు విసుగు దలకు విలుగుడు అన్న సత్యం నిరూపించే కావ్యం అల్లుతుంది. నిజంగా ఆ వర్ణన కావ్యమే! ఈ మాధుర్యపు మగతలో తెల్లవారుట గమనించని జనాలు-స్త్రీ పురుషులు-పెక్కురుండేవారు.

గాంధోళిగాడు :

హాస్యం ప్రతి నాటకానికీ అంగం. అదీ తెచ్చి పెట్టుకున్న అనవసర పాత్రగా అంగీకరించబడలేదు; ఎల్లాగో చెప్తాను.

ప్రత్యేకం ప్రతిపక్షుల్ని వక్రమార్గాన ఎద్దేవా చేయుటకే యేర్పడ్డాడు గాంధోళిగాడు. పెద్ద కాపునకో, ఊరి పెద్దకో యీ యేటా ఓసారి వచ్చి చూసి పోయే యీతడు ఊతకోలు...ఇల్లాగ కొంతకాలం గడిచాక యిది మోటు అనిపించిందో యేమో భాగోతాల ప్రసక్తిలో మాత్రం యీ వ్యక్తి మూతి బిగించుకొని, సత్యభామ పిలుపులకి ఉలకడు, పలకడు. నారీ వేషానికి చీర కట్టితే నే సరిపోతుంది అనుకొన్న రోజులకి ప్రాతిపదికగా, నలుగురూ నవ్వేవున్నా-అదీ నవ్వించటమే అనుకున్న ధీమాలో ఉండటం-వహ్వా. అదీ అభిరుచి.

ఆనాటి ఆ కథానాయికను-కాదు ప్రజాభిరుచికి-ప్రియులలో సంధానకర్త్రి - ఊహుఁ - కర్తగా 'నేను' అని నిలబడ్డ ఆవ్యక్తి, 'అమ్మా రావే! బొమ్మా రావే! కాస్త కృష్ణుణ్ణి వెదకగదవే' అని ముద్దుగా పిలిస్తే మరీ బిగిసి,- మూతి బిడాయించుకుంటే, యీ నాయిక విసిగెత్తిపోయి ఆఖరికి 'ఓసి ముండా రావే' అంటే ఆనందంతో-ముఖం చేటంతై-దరిచేరే ఆ విదూషకి ఆ నటికనే 'అబ్బ ఏమి అభినయం అనుకున్నారు' - పుంస్త్రీ గమనం!! రాను రాను విదూషకుడు లేందే ప్రధానపాత్ర రక్తికట్టద న్నారు. పాద ప్రహారణం సంపాదించిన కృష్ణునితో నీకు ప్రదక్షిణమైనా చేస్తానుగాని, నాకీదక్షిణా నాయకత్వం ఎన్నడూ రాకుండా మాత్రం అనుగ్రహించాలి' అనే సున్నితానికి అలవాటుపడి 'నేను హాస్యం చేస్తున్నాను, మీరు నవ్వండి' అంటే ఛళ్లున యికిలించే పద్ధతికి దూరులైనారు.

తెరలు :

ధిం తక్క తై ధిణతోంధిక ధినతై' అని తాళాల గింసురలలో ప్రతిపాత్రా పాదం అందుకుని గొంతెత్తితే అసహ్యమనిపించింది. అదీగాక అడవిలోఉన్నా అంతఃపురంలో ఉన్నా ఒకే పరిసరాల్ని ప్రవేశాన్ని తిలకించుటలో ఏదో లోటు కన్పించింది. దానికి ప్రతిఫలంగా తెరలు వెలిసాయి. ఇంతటితో ఊరుకోలేదు జనం. అద్దళం—హరిదళం—పూసుకుని హాజరైనా నారపీసుగడ్డాలైనా చీదరించుకున్నారు. అంతమాత్రంతోనూ వీరికి సంతుష్టి కాలేదు...స్త్రీ పాత్ర—నిజానికి పురుషసింహుడే అయినా—గంధ గజయాన కావలెనన్నారు. పలుకు ఒకుగూ చూపు బెడగూ సరిపోవాలనుకొన్నారు. మన ఎదుట, తగిన అభినయంతో, తగ్గ గొంతులతో జరిగిన విషయాన్నొక దానిని ప్రదర్శించే యీ పాత్రలు—అసలు వారు వీరు కాదన్నది ఎటిగే ఉండటంచేత—సభారంజకంగా ఆయాపట్టుల, పద్యం కూర్పులో పలకటమే, నోట పట్టడానికి, మనసుకు తట్టడానికీ వీలు అనుకున్నారు. కాని సభాస్తారులకు వెన్నుచూపి నడిచే రంగస్థల పాత్రల్ని నిరసించకనూ పోలేదు.

నాతి, నీతి, లేనిది ప్రదర్శనార్హంగా భావించనూ లేదు.

అలంకారం :

రాగిడి చంద్రవంకో, బంగారపు జడకూ అలవాటుపడిన సీత యేనాటిదో అయినా, అందెలూ అడ్డబాస త్యజించి, ఉంటే పటాగోలుసులూ,—అసలు అవిమాత్రం మోటకాదా అనితీసి దాచి, చెవులలో లకులతో, ఒంటిపేట పెట్టుగొలుసుతో ఉంటేనే హాయి అనిపించిందాయిరి. రాజసింహుని రసపుత్ర దుస్తులూ జుత్తూ చెమ్కీలాగూ, నెమిలి తురాయిటోపీ, స్లిప్పరు పాదరక్షలూతో సరిపెట్టుకున్నాం ... అడవిలో ఉన్నా శ్రీరామచంద్రుని ముఖకళలకు తీసికట్టు రాకుండా గడ్డం మీసం నున్నగా ఉండాలనీ, జన

ప్రేక్షకులు

లోపలికి ప్రవేశంలేని బైటి జనాలకు కూడా యింటి కప్పుదాటి ఫలానావారి గొంతురాయిది అని పించుకుంటేనే మరోసారి ఆఊళ్ళో ఆ హాల్లో పూజ!

'విమలోజ్వలాంగియీ...' అని చెల్లనూ పుల్లనూ చూడండర్రా! నేను చెప్పకుండా పాడేపోతున్నానని గొంతెత్తి దమయంతికి నిద్రాభంగం కాకుండా పారి పోయే నలుణ్ణి మరోసారి హెచ్చుగా వేసుకోకుండా- పాడకుండా - పోనిచ్చానూ అని ? వన మధ్యంలో దుప్పటి కప్పుకొని పడున్న భర్తాదుణ్ణి చూసి, అతడు యితణ్ణి గమనించకుండా 'హోహో, చోటు లేదిచ్చట' అంటే 'కూళవు దుర్మదాంధుడవు' అని పద్యంలో తిడితే 'వన్సుమోర్' - పెద్ద కుర్చీలల్లోని వాళ్ళయినా వదలకుండా అన్నాం. సుదేవుడు మాత్రం ఏమనుకు న్నాడో యేమో గాని 'తెలివాల్చు' అని—అంగ వస్త్రంబ్రాష్టుడే గా డ్రెస్సుమార్చుకునే అక్కరలేదు. గనుక—సామీ! నటునే అయినా అపర్ణాదుడు చోటు లేదన్నాడు. నలదమయంతుల్లో ఒక్కరూ దొరకలేదన్న మానసికావస్థ మీకు ప్రదర్శిస్తున్నప్పటి పలుకులే అప్పటికి వాటికి ముందున్న వాతావరణం సాయంగా మిమ్మల్ని కదిల్చాయి ఇప్పుడు మళ్లా పాడమంటే యింకా మెప్పించాలనుకున్న మనస్సుతో రాగం సాగదీయటమో, కుదించటమో, ఐ, అస్తుపిస్తు అవుతుంది. ఈ రంగం మొదణ్ణించీ ఆరంభింప అనుజ్ఞ అయితే...' అని చెప్పకుంటే మాత్రం వదిలామా ?!

'నాకీ రాజ్యము కావలె నంటినటే ఎన్నడైన నీతో' అనీ 'బంతిపూలు ఎవరు గోసిరే - నీళ్లుపోసి పెంచినాగదే' అనే తిబలామట్టులే తలలూపిస్తే...

ఏమిటనే గోలంతా? సమయం బేసమయం లేకుండా! ఏదైనా అడిగితే పద్యంలోనా జవాబు చెప్పటం!...అనుకుంటూ వచ్చి, వచనానికి— అందులోనూ మామూలు సంభాషణా చెవికింపై అపార్థం రాని పలుకూ, నిఘంటు తెలిస్తేనేకాని, నిగ్గుతేలని సమాసంలేని వాక్యాలూ, విసుగించకుండా ధ్వని ప్రాధాన్యమైన వర్ణనా, అలిస్తూవచ్చారు...

మహారాజు కోపంగాని, సంతసంగాని, కనుగోల కులతోణికిసలాడుతుంది గాని, వాచికాంగిక ప్రస్ఫు టముప్రట అస్వాభావికమని గ్రహించాక నరకుడు, రావణుడు, హిరణ్యకశిపుడూ, కడుపులో పిండాలు కదిలేట్టు అరచే గొంతునకు 'అబ్బా' అనుకుని చెవులు మూసుకోలేదా?...రాజరాజు 'తప్పెవరిదో నిర్ణ యించే ముఖకవళికా గొంతు రుద్ధతలలో తెలివ్రాలితే గుండెలు పట్టుకున్నట్లుయి ఘట్టిగా ఊపిరి పీల్చుకుని తలల్లో ఎవెవో స్మృతుల రేపుకోలేదా?

మర్యాదలు :

కొంతకాలం ఏ ధనికులో యీకళా రాధకులను బహూకరించి పోషిస్తూ వచ్చేవారా, యీనాటికి పరి వర్తనం కూలినాలిజనాల చేతకాసుల ముంపే సంస్థ నిలిపే వెల్లువ! ఆదాయానికి అధికారం తోడై ఆసరా అయ్యే స్థానాన్ని—ప్రజాపోషకత్వాన్ని—అవ తలికి నెట్టి, ముందు సీత ఎక్కే కామందులవుతున్నారు. తమనుతాము మరువని స్థితిలో నటించే ఆకథా సరళిలో మనల్ని రసపుష్టుల జేసి 'మైమరపిస్తాంటే హాయి అను కునే పట్టులో ఏపనిమీదో బైటకుపోయివచ్చిన ఆ సామీ 'అయిపోతోందే' అన్న ఖంగారులో కుర్చీలూ బెంచీలూ తప్పించుకువచ్చే శ్రమ పొందటం యిష్టం లేక రంగస్థలం మీదనుంచి రెండంగల్లో గెంతి తన స్థానానికి పోబోతాడు ఇఖ చూచుకోండి!'దాసీ'... తలుపువెయ్యమని చెప్పలేదటే" బుద్ధిలేదూ. పిలివాళ్లు దూరుతారని?!"అన్న చిత్రాంగి చిన్ని చపేటంతో తల గిఱ్ఱున తిరిగి క్రిందబడుతూ వచ్చారు కూడా.

'పెద్దిగడ్డి వచ్చాడు మొదలాడు' మన్న కాలం దాటివచ్చాం గనక బేటరీలైటు ఫోకస్ చెయ్యటం విజ్ఞానం కనిపెట్టి యిచ్చిందిగా—ఉపయోగించుకో వద్దూ మరీ?...'వన్నెల విసిన కర్ర! నిన్నువదలి నన్ను చూసే నిర్భాగ్యులెవ్వరే?' అనే శింగరాజు లింగరాజు ఖబుర్లకు ఘొల్లుమంటే వెనక వాళ్లంతా పాపం! తన రసికతా సార్వసార్వ్యానికే యీ ఎగతాళి అనుకోకుండా ఆనవ్వులో యీతసామీ కూడా వెలవెలా నవ్వులు పోలేదా?...

...

దీనితో పోనిచ్చామా?...పాత్ర తన వేసంలోనే సంగీత.కచేరీ చేసేందుక్కూడా అవును-అప్పటితో గాని రక్తి కట్టవద్దూ? యిచ్చిన డబ్బులు కిట్టొద్దా?... సావకాశం యిచ్చిన విశాలహృదయం.

పేర్లుచూసి యీనాటకంలో అమరుతాడా లేదా అన్నది గమనించటం, పెద్దల చాకచక్యాన్ని అనుమానించటమనే దుస్సంకల్పం లేనివారం కాబట్టే

గ్రామఫోనుపాటలు పాడతారన్న ప్రచురణ ఉంటేనే దండిగా కట్నాలు కప్పగల్గాం...!

రాతు కొద్దీని:

ప్రజాభిరుచినిబట్టి పాకం కుదురుతోంటుంది. పురమాయింపులోనే నిగ్గులు తేలుతవి.

'రసపుత్ర విజయం — వేణీ సంహారం— బొబ్బిలి—' యిత్యాది పద్యగద్య జిగిబిగి నాటకములను అగ్ర మొనర్చుకొను బాధ్యత వహించ నిచ్చలేక నే 'వేనరాజు' మరుగున పడుతి.

ఏపనిలేని రోజుల్లోనో భాగోతంకడ్తే తెల్లవార్లూ కూర్చుని ఉండేవారనండి. అంతగా భూమినే ఆశ్రయించుకు బ్రతికే జీవులంకాని యీనాడు ...మర్నాటి కొలువులకు మగతరాకుండాను, మనస్సుకు విశ్రాంతీ, భావోత్తేజం కల్గిస్తూ తక్కువ కాలంలో ముగింపు అయ్యే నాటికలు కోరుతున్నాం.

అందునా, దీర్ఘాలుకాని చక్కటి వచన సంభాషణలోని ఏకాంకికలు-ప్రదర్శనార్హాలే. ఒక దానిలో ఒకటి కల్పించి విషయాన్ని క్లిష్టం చేసేకంటె 'సత్తిగులలో యిమిడిన డక్కా మజిలీనులా' చవులూరిస్తవి; కళ్లు మెరుస్తవి. అనే కుతూహల పడటంలేదా మనం?

ఎరుపు సొమ్ము ఒఱుపుచేటు, పుట్టింటదిపసుపు కొమ్మైతేం'... తెనుగుదనం పుణికి పుచ్చుకొన్న రాగ వరసలు అవసరమైనపట్ల వాడనిస్తే ఎంతముద్దు!

అల్లాగని గిరిగీసు కూర్చుంటామా? పెద్దన కవీంద్రుడే పెఱజాతిమాటలు వాడుకొన్నాడు; అక్కడివార లిక్కడకి వచ్చే రోజుల్లోనే ఆకథ ఐతే- దూరాలు తగ్గి ఆచారాల సహా ఐక్యమయ్యే యీ రోజుల్లో శ్రుతి పేయాలైన హిందూస్తానీ వరసలు అనుకోకుండా కలగాపులగమవటం ఆదరించకపోతామా? ముళ్లున్నవని గులాబీ మూచూచేందుకు వెరుస్తామా? అనువులు వెదుక్కుంటాంగాని...

వ్యక్తి సంఘాన్ని, సంఘం దేశాన్ని, సర్వతోముఖంగా సంపూర్ణకళల విలసిల్లేందుక్కై తాపత్రయ పడుతూండటం సహజం ... ఇందుకు పటుత్వాలైన రచనలు పుట్టటకుతగ్గ ప్రజాప్రోత్సాహం [Demand] బాధ్యతా మన నెత్తిపైన వేసుకోవాలి; 'వాడొకందుకు పోస్తున్నాడు; వీడొకందుకు త్రాగుతూన్నాడు' అన్న సామెత వర్తించుకొన్నంతకాలం ఏ జాతీ ముందడుగు వేయలేదు. పాతిలోని ప్రాగల్భ్యాన్ని ఏర్చి కూర్చి స్మరణకు తెమ్పుటగాని, నేడు జరుగుతూన్నదే ముంగుకు పెటుటగాని, కాలాన్ని నెట్టుకొని యిల్లా ఉంటే ఉత్తేజితాలైన భావసౌందర్యాల చాకాల విహరించే పొరపొచ్చాలు లేని పొరుగు బాంధవ్యాలు నిలుస్తవని భావికాలపుష్టినీ తుష్టినీ చిత్రించుటలో సౌకుమార్యం ఉంది.

ఇచ్చేవారు యిల్లా నడవాలన్నా ఎక్కువమందికి కావలసిందీ లాభించేదీ చిక్కనీయక పోయినా, మనకింత మట్టుకే రాసిఉంది అని పడిఉండే జాతి తెరలిపోయింది కాదని అడ్డేవాళ్ళుంటే పీఢని పడే కాలమే మన చుట్టూఉంట!

పురమాయింపు:

పరువంగల రచనలు ఏ భాషలో ఉన్నా అనువాదయోగ్యాలే! కానైతే అసలుసరకు బంగారమే అయినా వారి వారి మనసుబట్టే వస్తువులు పురమాయించుకోవలసి వస్తుంది.

ఈ పని ప్రేక్షక మహాశయులది. సత్యదూరాలు కాని చారిత్రక వ్యక్తుల్ని రంగస్థలంపై అనుకరిస్తే ఆనందించక పోతామా?

“అడగందే అమ్మైనా పెట్టదు”; “సంగీతానికి చింతకాయలూ రాలవు!” ఇది అవును, యిది కాదు అని విప్పి చెప్పగల ధీమా ఉండి, ఎదిరి అవునూ కాదూ అని బిగిస్తే ప్రతిష్టంభన పడితే ఉంది మజా. చక్కటి తీరులు మొలుచుకుని వస్తవో లేదో చూడండి! “లేస్తే మనుష్యులంకాదు. లేవరనుకొన్నంతవరకే యీ మాంద్యం! కావలసినమార్పు పైనున్న పెద్దలు కాదు తెచ్చేది- మనం, మనలో ఉన్న ఉన్నతాశయాల ప్రస్ఫుటపుబలమా...వాటికొక రూపం యేర్పడి ప్రజాహృదయాల కరగని రీతులకు కొతగా ప్రచారసంచార మొనర్పవలెననే గాఢవాంఛ పుట్టుకొస్తోంది కదూ!

ఔను! మనస్సుల్లో ఉన్న మీ యీకోరిక మీ ముఖాలే తెల్పుతున్నాయి.